## కట్టుకున్న భార్య అందుబాటులో వున్నా పరస్త్రీకోసం పాకులాడిన అతనికి చివరకు మిగిలింది?

అవధానుల సుధాకరరావు కథ

# నిర్ణయం

సిగ్గు తెరలని తొలగించుకుంటూ-నెమ్మదిగా తలెత్తింది భారతి

ఆమె కెదురుగా కుర్చీలో పాతికేళ్ళ యువకుడు కూర్చున్నాడు.

చుట్టూ యిరుపక్షాల పెద్దలు. అది పెళ్ళి చూపుల సన్నివేశం.

ముందుగా కాఫీ, టిఫిన్ల తతంగం ముగిసింది ఆ తర్వాత పిల్లని తీసుకొచ్చి, కూర్చోబెట్టారు.


భారతి శరీరం సన్నగా వణుకుతోంది. గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి.

అబ్బాయి, అమ్మాయి యిద్దరూ ఏం మాట్లాడుకోలేదు. వారి తరఫున వారి పెద్దలే కొన్ని మాటలు అడిగి, జవాబులు చెప్పించారు. తమ నిర్ణయం తరువాత తెలియచేస్తామని మగ పెళ్ళి వారు శలవు తీసుకున్నారు. ఆ తిరువాత మూడు రోజులకి పిల్ల నచ్చిందనే శుభ వార్తతో పాటు, కట్నం యిరవై వేలు కావాలనే డిమాండ్ కూడా పంపించారు.

అనుకూలమయిన సంబంధం అనిచెప్పి-భారతి తల్లిదండ్రులు ఈ సంబంధానికి వొప్పుకున్నారు శుభ ముహూర్తం నిశ్చయమైంది

భారతి మెడలో మూడు ముళ్ళుపడ్డాయి. అందుకుగాను తల్లి దండ్రులకి పాతికవేల ఖర్చు. ఆడపిల్లని కన్న పాపానికి నానా యాతనలుపడి, కట్నం డబ్బు సమకూర్చి, పెళ్ళి చేయాల్సిందేనా...?

భారతి మనసులో సన్నటి మంటలా రాజుకుంటున్న ఈ ఆవేదన-మొదటి రాత్రి భర్త మాటలకి కొంత చల్లారింది.



"భారతి! మీ దగ్గర్నుంచి కట్నం తీసుకుని ఈ పెళ్ళి చేసుకున్నందుకు-నిజంగా నేను సిగ్గుపడుతున్నాను. నాకు భార్యగా రాబోయే అమ్మాయి సుఖ, సంతోషాలతో రావాలిగాని-కట్న, కానుకలతో కాదు... నా ఈ అభిప్రాయానికి విరుద్ధంగా, ఆశయాలకి వ్యతిరేకంగా-నీవు తెచ్చిన కట్నాన్ని స్వీకరించడానికి కారణం - పరిస్థితులకి లొంగి, బాధ్యతలకి తలొగ్గి..." అతని సంస్కార హృదయానికి మురిసి, ఉప్పొంగి పోయింది భారతి.

కుమారి నుండి శ్రీమతిగా మారిన

భారతి పుట్టింటిలో వున్న పద్దెనిమిదేళ్ళ అనుబంధాన్ని, అలవాటుని వదులుకో డానికి ఎంతో బాధపడింది.

గృహిణిగా మరో యింట కాలు పెట్టింది భారతి. ఆంధ్ర రాజధానిలో ఆమె సంసార జీవితం శ్రీకారం చుట్టుకుంది.

* * *

కొత్త కాపురం, కొత్త జీవితం, కొత్త బంధం...నూతన వైవాహిక జీవితంలో-స్వర్గసుఖాలు అనుభవిస్తూ, ప్రణయ లోకాల్లో విహరిస్తూ ఈ లోకాన్ని మరిచింది కొత్త జంట శారీరకంగా ఒకరి కొకరు పూర్తిగా, సంపూర్ణంగా లొంగిపోయారు. తీయని అనుభవాలెన్నో ఇచ్చి, పుచ్చుకుని తమ బంధాన్ని పటిష్టపరచుకున్నారు...అలా అన్యోన్యంగా వుండగానే మేరేజి మొదటి ఏనివర్శరి ఘనంగా జరుపుకున్నారు

వయసు వొరవడి తగ్గి, కోరికల ఉధృతం నెమ్మదించి, శరీరాల ఆకర్షణ మందగించి-వారి వైవాహిక జీవితంలో రెండవ సంవత్సరం విముఖత్వానికి చోటిచ్చింది.

ముఖ్యంగా-అతనిలో వచ్చిన మార్పు చాలా పెద్దది.

ఆఫీసువేళ అయిపోగానే యిల్లు చేరడం లేదు వచ్చేటప్పుడు రెగ్యులర్‌గా పూలు తీసుకొచ్చే అలవాటుని విస్మరించాడు.

యింట్లో వున్నంత సేపు ఇదివరకటిలా భార్య కొంగు పట్టుకు తిరగడం లేదప్పుడు. ఏ పుస్తకమో చదువుకుంటూ కాలక్షేపం చేస్తున్నాడు.

ఈ మార్పులన్నింటికి తోడు-భర్త తనని అలక్ష్యం చేస్తూ, తనకి దూరంగా వుండటం భారతికి అసంతృప్తిని కలిగిస్తోంది.

* * *

ప్రసాద్ ఈ రకంగా మారడానికి కారణం-సుజాత. అతను పనిచేసే ఆఫీసు లోనే ఆమె కూడా వుద్యోగం చేస్తోంది. పైగా ఇద్దరివీ పక్క, పక్క సీట్లు

పెళ్ళయిన కొత్తలో భారతిపైన అతనికి విపరీతమైన మోజు వుండేది. ఆమెని క్షణం కూడా వదలబుద్ధి అయ్యేదికాదు. పెళ్ళయి ఏడాదయిపోయింది. అందుకని ఆమె మీద యిష్టం తగ్గింది. ఎప్పుడు యింటో వుండే పెళ్ళామే కదాని, తేలిక భావం ఏర్పడింది.

అతని మనసిప్పుడు సుజాత మీదకు మళ్ళింది.

ఆమె వివాహితురాలు రెండేళ్ళు సంసారం చేసిం

ఏదో విషయంలో ఆమెకి భర్తతో అభిప్రాయ భేదాలొచ్చాయి. మాటా మాటా పెరిగింది. విడిపోయారు ఇప్పుడామె ఒంటరిగా వుంటోంది. దీన్ని అవకాశంగా తీసుకుని-ఆమెని పొందడానికి ప్రయత్నాలు ప్రారంభించేడు ప్రసాద్.

ఓ రోజు సుజాతని యింటికి తీసుకెళ్ళి-భారతికి పరిచయం చేసాడు.

* * *

నిజానికి సుజాత పెద్ద అందగత్తేమీ కాదు శరీరం రంగు నలుపు కాని-మనిషిలో ఆకర్షణ వుంటుంది. ఆమె 'ఫిగర్' మగాడికి పిచ్చెక్కించే విధంగా వుంటుంది. ఆమె శరీరంలో ఏ భాగాని కా భాగం

పుష్టిగా, తీర్చిదిద్దినట్టుంటుంది.

ఆమెని తనవేపు తిప్పుకోడానికి కొన్ని చిట్కాలు వుపయోగించేడు ప్రసాద్. ఆమెకి సంబంధించిన విషయాలపట్ల గొప్ప ఆసక్తి కనబర్చడం, ఆమెచేసే ప్రతి పని లోనూ ఏదో ప్రత్యేకతని ఎత్తి చూపడం, ఇక వీలు దొరికినప్పుడల్లా ఆమె అందాన్ని వర్ణించడం. ఈ ఆఖరి చిట్కా అతనికి బాగా ఉపయోగపడింది


భర్తకి దూరంగా వుంటూ, అలవాటైన సుఖానికి మొహం వాచి వున్న సుజాత-ప్రసాద్‌కి చేరువైంది. ఎదురు చూసిన అవకాశం రాగానే ప్రసాద్ సంబరపడిపోయాడు. ఆమెనుండి తీయని సుఖాన్ని, ఎప్పటికీ గుర్తుండే అనుభవాన్ని జుర్రుకున్నాడు

ఈ విషయం భార్యకి తెలియకుండా మెయింటైన్ చేస్తూ-రెండు చోట్ల కథ నడుపు కొస్తున్నాడు ప్రసాద్.

* * *

మాసిపోయిన బట్టలు తీసి చాకలాడికి వేసే పనిలో వుంది భారతి ప్రసాద్ బట్టలు తీసివేసేముందు-అలవాటు ప్రకారం ఓసారి జేబులు వెదికింది. ఓ దస్తీ బయటపడింది. అది అతను వాడేదికాదు. స్త్రీలు వాడే చేతి రుమాలు అది దానికి మధ్యలో "ఎస్" అనే అక్షరం కుట్టబడి వుంది, ఎర్రదారంతో.

ఆ దస్తీ ఎవరిదో కూడా తెలుసు భారతికి. దాన్ని అంతకుముందు సుజాత చేతిలో వున్నప్పుడు చూసింది. అదే ఇది...



ద స్తీలు తారుమారైనా తెలుసుకోలేని స్థితిలో వున్నారంటే-కధ చాలా దూరం వచ్చివుండాలి

ఆమె ఆలోచనకి-సంస్కారం అడ్డు తగిలింది. ఒకవేళ పొరపాటున ఇలా జరిగిందేమో...? ఆమె ఓ నిర్ధారణకి రాలేకపోయింది... ఏది ఏమైనా-వారిద్దరికి ప్రవర్తన మీద అనుమానం మొదలైంది

* * *

ఓ మధ్యరాత్రి నిద్రలోంచి మెలకువొచ్చింది భారతికి. దాహంవేసి, లేవడానికి ప్రయత్నించింది సాధ్యపడలేదు ప్రసాద్ చేతులు ఆమెని బంధించివున్నాయి... ఆమె మెల్లిగా విడిపించుకోడానికి ప్రయత్నించగా, అవి మరింత బిగుసుకుని, ఆతనిలో ఐక్యం చేసుకున్నాయి. అతను ఆ నిద్రావస్థలోనే ఒక చేయి ఆమె నడుం చుట్టూ వేసి, మరో చేత్తో వక్షస్థలాన్ని తాకుతూ - పెదవులందుకున్నాడు. ఆ సుఖానుభూతి పారవశ్యంలో, ఒళ్ళుమరిచి "సుజా...మై డార్లింగ్..." అంటూ ఆమెలో కలిసిపోయాడు

పూర్తిగా తెలివిలో వున్న భారతి ప్రామ్పడిపోయింది. ఆమె గుండె అవమానంతో రగిలిపోయింది

ఈ సమయంలో, ఈ స్థితిలో-ఆమెని తలచుకుంటూ, పలవరించుతున్నాడంటే-వారి మధ్య 'ఇలాంటి' బంధం ఏర్పడినట్లే కదా! ఆ క్షణంలో ప్రారంభమయింది భారతికి-భర్తపట్ల అసహ్యం...

* * *

ఓ ఆదివారం సాయంత్రం సుజాత వచ్చింది. లోలోపల ఎలావున్నా, పైకి నవ్వుతూ, ఆమెని సాదరంగా ఆహ్వానించింది భారతి. సుజాతకి తనెదురుగా పీట వేసి, కూర్చోబెట్టి, తను టిఫిన్ చేసే కార్యక్రమంలో పడిపోయింది భారతి

ప్రసాద్ డ్రాయింగ్ రూంలో పేపర్ చదువుతూ కూర్చున్నా, అతని మనసంతా సుజాతపైనే వుంది

భారతి వారిద్దరి గురించే ఆలోచిస్తోంది ఆమె మనసులో ఓ 'ప్లాన్' వుంది అదిప్పుడు అమలులో పెట్టబోతుంది ఆమె. దాంతో నిజా, నిజాలు బయటపడ్తాయి

ఓ ప్లేట్ నిండుగా పకోడీలు పెట్టి, గ్లాసులో మంచినీళ్ళు పోసింది. "ప్లీజ్ ఏమీ అనుకోకపోతే, ఇది మా వారికిచ్చి వస్తారా? ఆ లోపు నేను కాఫీకి నీళ్ళు పడేస్తాను" అంది

"మనలో మనకి ఆ పట్టింపేమిటి? ఇలా ఇవ్వండి ఇచ్చి వస్తాను" అని హుషారుగా అందుకుని, లేచి వెళ్ళింది.

నెమ్మదిగా ఆమె వెనకే వెళ్ళింది భారతి తలుపుచాటుగా నిలబడింది

ఇలా దొంగచాటుగా వారిని కనిపెడ్తున్నందుకు ఆమెకి సిగ్గుగా వుంది. ఇంటికొచ్చిన అతిధిని ఇలా పరీక్షించడం ఆమెకి కష్టంగా వుంది. కాని తప్పదు...

మొదట గాజుల శబ్దం వినబడింది భారతికి

"అబ్బ! చెయ్యి వదలండీ... భారతి చూస్తే ఇంకేమైనావుందా?" సుజాత గొంతు సన్నగా పలికింది.

"ఏం భయంలేదు ఈ రోజు మొదటాట సినిమా చూద్దామా?" ప్రసాద్

గుసగుసగా మాట్లాడుతున్నాడు.

"మీ ఆవిడ్ని కూడా రమ్మనండి"

ఇక అక్కడ నిలబడలేదు భారతి. వంటగదిలోకి వచ్చింది. ఆమె మనసు అల్లకల్లోలంగా వుంది.

ప్రసాద్ లోపలికొచ్చి - ఆమెని సినిమాకి రమ్మని అడిగేడు "బాగా తలనొప్పిగా వుంది. మీరు తప్పదంటే ఎలాగో రావడానికి ప్రయత్నిస్తాను" భర్త ముఖంలోకి చూస్తూ అంది.

"అలాగా అయితే వద్దు. సినిమా చూస్తే ఇంకా ఎక్కువవుతుంది. అమృతాంజనం బాగా రాసుకుని, కాసేపు నిద్రపో!" అతి ప్రేమ నటిస్తూ ఉచిత సలహా పారేసాడు.

ముందు సుజాత వెళ్ళింది. తరువాత ఓ పావుగంటకి ప్రసాద్ బయటపడ్డాడు. మళ్ళీ రాత్రి పదిగంటలకి వచ్చాడు.

"ఆలస్యమయిందేమండీ? సినిమాకి వెళ్ళారా?" అతడి నిజాయితీని పరీక్షిస్తూ అడిగింది.

"అబ్బే... లేదు ఓ సాహితీ సమావేశం జరిగితే వెళ్ళాను. పెద్ద పెద్ద రచయితలు చాలామంది వచ్చారు. తడుముకోని అబద్ధం...

మరునాడు ఉదయం - అతని షర్టు జేబులో రెండు సినిమా టిక్కెట్టు ముక్కలు - బాక్సు తరగతివి, భారతికి దొరికాయి.

* * *

ప్రసాద్ ఆఫీసు పనిమీద క్యాంప్ వెళ్ళాడు. భారతికి ఒంటరితనంతో విసుగెత్తి పోతుంది. ఆ సమస్యని పోగొడుతూ ఆమెకి ఓ ఫోన్‌కాల్ వచ్చింది. అప్పుడు అది ఆమె బాబాయి దగ్గర్నుంచి. అతను ఢిల్లీలో పెద్ద సైంటిస్టు. ఏదో కాన్ఫరెన్సు కోసమని హైద్రాబాద్ వచ్చి, ఫలానా హోటల్లో దిగేనని అడ్రసు, వివరాలు చెప్పి, అక్కడికి భారతిని రావలసిందిగా కోరాడు.

యింటికి తాళం పెట్టి, ఆటోలో బయల్దేరింది భారతి. హోటల్ గదిలో, బాబా

## బ్రేకులు



తెల్లవారి అంతా అంటుకుపోతోంది. ఆకాశానికి ఎగిసే మంటలకేసి చూస్తూ నిస్సహాయంగా నిలుచున్నాడు యజమాని. అంతలో ఒక వాటర్‌టాంక్‌తో వున్న లారీ మంటల్లోకి దూసుకొచ్చింది. మంటలు ఆరిపోయాయి. ఆ లారీ డ్రయివర్‌కి రెండువేల రూపాయల బహుమతిని యిచ్చి "దీంతో ఏంచేద్దామనుకుంటున్నావ్" అని అడిగాడు యజమాని.

"ముందు లారీకి బ్రేకులు బాగుచేయించుకోవాలి" చెప్పాడు డ్రయివర్.

—జి. యస్. శర్మ (అమలాపురం)

యితో కబుర్లు చెబుతున్న భారతికి పక్క రూంలోంచి మాటలు విన్పించాయి- మధ్య మధ్య నవ్వులు. "ఎవరో కొత్త దంపతుల్లా గున్నారమ్మా! ఒకటే నవ్వులు, కేరింతలు...తెగ అల్లరి చేస్తున్నారు." వివరిస్తూ అన్నాడు ఆమె బాబాయి

ఆ రెండు గొంతులు భారతికి సుపరిచితమే. అనుమానం తీర్చుకోవడం కోసం, రిసెప్షన్‌కి వెళ్ళి అడిగింది-ఫలానా నెంబర్ రూంలో ఎవరున్నారని...

"మిస్టర్ అండ్ మిసెస్ ప్రసాద్, కాకినాడ..." సమాధానం. భారతి మనసు భగ, భగ మండిపోయింది.

కాకినాడా, వల్లకాడా! వాడు నా మొగుడు ఆది మొగుణ్ణి వొదిలి, ఊరి తెగించి తిరుగుతున్న ఓ డర్టీ బిచ్!

భారతి గుండెలో ఆవేశపు అగ్ని పర్వతం బ్రద్దలయింది...

* * *

ప్రసాద్ రెండు రోజుల తర్వాత యింటి కొచ్చాడు...చేతిలో సూట్‌కేసు టేబుల్ మీదకు విసిరేడు అతని ముఖం తృప్తితో వెలిగిపోతుంది. మనిషి ఉల్లాసంగా కన్పించేడు

"ఎక్కడ్నుంచి రావడం...?" భారతి ప్రశ్నించింది.

"కేంప్‌కి వెళ్తున్నానని చెప్పే వెళ్ళానుగా...!"

"ఏ ఊరు...?"

"విజయవాడ...." ఎంతో సహజంగా చెప్పాడు.

"వెరీ గుడ్. మీ తెలివి తేటలకి హేట్సాఫ్..."

"అంటే...?" అనుమానంగా భార్య ముఖంలోకి చూసాడు.

"ఏం లేదు స్నానానికి నీళ్ళు పెట్టాను. వెళ్ళండి..." మాట మార్చింది.

"సరేగానీ...నువ్వు కాస్త నీరసంగా కన్పిస్తున్నావ్...ఒంట్లో సరిగా లేదా?"

భారతి సూటిగా ప్రసాద్ కళ్ళలోకి చూసింది

"ఏంటి కథ...? గాలి-సుజాత మీద నుండి యిటు మళ్ళింది...?" ప్రసాద్ అదిరిపడ్డాడు

"భారతీ! నువ్వు అనవసరంగా అనుమానిస్తున్నావు మేం కేవలం స్నేహితులమే...!" భుజాలు తడుముకుంటూ అన్నాడు.

"కిన్నెర హోటల్...రూం నెంబర్ 216...మీ స్నేహం-డబుల్ కాట్ బెడ్ మీద ఏం...?" నిలదీసింది.

ప్రసాద్ ముఖంలో నెత్తురుచుక్కలేదు.

"అయితే, నీకు తెలిసిందన్నమాట?"

"మీ సంజాయిషీ...?"

ప్రసాద్‌లో పురుషాహంకారం తలెత్తింది. మగవాడిననే అభిజాత్యం పడగ విప్పింది.

"ఏమిటే నీకు చెప్పేది? నోరు మూసుకుని, ఓ మూల పడుండు ఒక్క సుజాత కాదు-జయంతితో తిరుగుతాను. నా కిష్టమైతే ఏ వాసంతినో వుంచుకుంటాను...

నా వ్యవహారాలన్నీ నీ కనవసరం నీ లిమిట్స్ నీ కున్నాయి...వండడం...పిలిస్తే పక్కమీదకు రావడం...అంతే...ఒళ్ళు దగ్గర పెట్టుకుని, నీ హద్దుల్లో నువ్వుండు" నిర్లక్ష్యంగా అనేసి, వెళ్ళి

పోయాడు.

రోషంతో భారతి కళ్ళు ఎర్రబడ్డాయి అప్పుడే అప్పుడే ఆమె ఓ నిర్ణయానికి వచ్చింది అది తిరుగులేనిది, తెలివైనది.

*   *   *

ఆఫీసు పనిలో వున్న ప్రసాద్ కి, పక్కింటి కుర్రాడు ఓ ఉత్తరం ఇచ్చి, మళ్ళీ అదేవేగంతో పరుగుతీసాడుబయటకు అది భారతి రాసింది...

ఆ సమయానికి ఆమె ఎక్కిన రైలు ఆ వూరు దాటి యాభై మైళ్ళు ప్రయాణం చేసి వుంటుంది

ప్రసాద్ ఉత్తరం చదవసాగేడు.

"మిష్టర్ ప్రసాద్ !

నీవు కట్టిన తాళి నీ యింట్లో, నువ్వు బట్టలు తగిలించుకునే హేంగర్ కి వ్రేలాడుతూ వుంటుంది...వెళ్ళి తీసుకో...

నీ దృష్టిలో అర్ధాంగికి అంతకంటే విలువలేదు కదూ !

ఇప్పుడు నీకు భార్యలేదు.

ఏ అడ్డమైన తిరుగుళ్ళు తిరిగినా—అడ్డు చెప్పేవారు, అడిగేవారు లేరు.

జయంతి, వాసంతి ఇంకెవరున్నారో వారందర్నీ తెచ్చి యింట్లోనే పెట్టుకుంటావో, నెత్తిమీదెక్కించుకుని ఊరేగుతావో నీ యిష్టం

నిన్ను క్షమించాలని, నీతో సర్దుకు పోవాలని నేను ఆలోచించలేదు. కారణం చెప్పమంటావా-?

నీ కథే రివర్స్ అయి, నీ స్థానంలో నేనే వున్నాననుకో. అప్పుడు నువ్వు ఔదార్యం చూపుతావా...? నో...నువ్వే కాదు...ఏ మగాడూ సహించడు ఏం... మా ఆడవాళ్ళైనా అంత అభిమానం లేని జాతి...? మీరు ఏ బజారుముండతో కులికి వచ్చినా—యింటికొచ్చేసరికి మేం మీ కోసం తయారుగా వుండాలా...?

చూడు—మన యిళ్ళలో పెంపుడు కుక్కలుంటాయే, అవి ఎప్పుడో యింత ముద్ద పడేస్తే, ఎప్పటికీ నమ్మకంగా పడి వుంటాయి

యూనివర్శిటీ చదువుకున్న నీవు-ఆ నోరులేని, మూగ జంతువు ముందు ఎంత దిగజారిపోయావ్...! కనీసం, నేను తెచ్చిన ఇరవై వేల కట్నం అయినా, నిన్ను ఆ మాత్రం 'ఫెయిత్ ఫుల్'గా వుంచక పోవడం—శోచనీయం

ఇప్పటికే చాలా రాసాను...

ఎప్పటికీ శలవ్...

—భారతి.

ఇలా జరుగుతుందని కలలో కూడా ఊహించని ప్రసాద్-కర్తవ్య విమూఢుడు అయ్యాడు....అతని బుర్ర పనిచేయడం మానింది. అప్పుడే ఆఫీసుకి వచ్చింది సుజాత.

ఒక్కొక్కరి సీటుదగ్గరకు వెళ్ళి, తను తెచ్చిన స్వీటు పంచుతోంది. ప్రసాద్ కి కూడా ఇచ్చింది ఒకటి.

"ఏమిటి విశేషం...?" అడిగాడు.

"మా వారు రాజీకి అంగీకరించారు. ఈ రోజునుండి ఆయన దగ్గరకు వెళ్ళి పోతున్నాను..." ఆమె ముఖంలో సంతోషం నిండి వుంది.

ప్రసాద్ ముఖం జీరో బల్బులా అయింది.

*